గుంతకల్లు మునిసిపాలిటీయొక్క ఈ దిగువ నుదటపరించిన షెడ్డు రూములు ఆక్రమించుకొను పాక్కును 15—11—1977 వ తేది మంగళవారము ఉదయము 11—00 గంటలనుండి కమీషనరు మరియు ప్రత్యేకాధికారిచేగాని లేక వారి ఆదేశాలపై నిందిన మరియొకరిచేగాని బహిరంగముగా మునిసిపలు ఆఫీసునందు వేలము చేయబడును.

షెడ్డు వివరములు	ఆక్రమించుకొను పాక్కు కాల పరిమితి
మెయిను రోడ్డులోని పాండయ్య స్టాల్సులోని షెడ్డు రూములు 1 నుండి 3 వరకు మరియు 5 నుండి 16 వరకు.	1.12.1977 నుండి 31.3.1982 వరకు

వేలములో పాల్గొనువారు అనంతపురం జిల్లా 1977 వ సంవత్సరపు అక్టోబరు నెల గజెట్టులో ప్రచురించిన పరతులకు లోబడి రూ.లు 500 నగదు దరావత్తు చెల్లించి భూములపైన తహశీల్దారుగారినుండిగాని, భవనములపైన మునిసిపలు కమీషనరుగారినుండిగాని రూ. 20,000 తగ్గని విలువగల సెక్యూరిటీ పర్చిసికెట్టు బాండు చేయవలెను. ఇతర వివరములు మునిసిపలు ఆఫీసు పని వేళలలో తెలిసి కొనవచ్చును.

(సం) కె. వెంకటరెడ్డి,

కమీషనరు మరియు ప్రత్యేకాధికారి.

గుంతకల్లు మునిసిపాలిటీ.

గుంతకల్లు,

తేది: 22.10.77

పండగ సమయంలో విభ్రాంతపరిచే సదుపాయం

10% డిస్కౌంట్

మీరుకొనే టెక్స్‌కామ్ టెక్స్‌టయిల్స్ అన్నిటిపైనా

ఈ పండుగ సమయంలో మీకు మా శుభాకాంక్షలు మామూలువైనా, మహత్తరమైనవి. ఈ సంవత్సరం పొదుపునా, మీజీవితానికి అనందాన్ని చేకూర్చే పాటన్నింటిపై డిస్కౌంట్ రేట్లలోనే అనుభవించండి. టెక్స్‌కామ్ డ్రెస్ మెటీరియల్, దోతీలు, ఫర్నిషింగ్ ఫ్యాబ్రిక్‌లు. చీరెలు మరియు షర్టింగులు.

టెక్స్‌కామ్ అంటే టెక్స్‌టయిల్స్

టెక్స్‌కామ్ బట్టలలో మీరు సర్వదా దర్జాగా ఉండాలని మా అభిలాష.

టెక్స్‌టయిల్ కార్పొరేషన్ ఆఫ్ మహారాష్ట్రా లిమిటెడ్

అన్ వికార్ బిల్డింగ్, అదాలత్ రోడ్,

ఔరంగాబాద్ (మహారాష్ట్ర)

పండుగ బోనస్.

రూ. 50/కాని అంతకు హెచ్చుగాని కొంటే, 10% డిస్కౌంట్‌తో పాటు ఉచితంగా ఎక్స్‌పోర్టు క్వాలిటి చేతిరుమాలు దొరుకుతుంది.

ఈ సదుపాయం టెక్స్‌కామ్ అధీకృత స్టాకిస్టుల వద్ద మాత్రమే

ఈ సదు పాయం నవంబరు 15, 1977 వరకును.

O అడ్వా.-TT 7 204 TL



సుఫలతో మీపైరు సింగారం మీచేను బంగారం

సుఫల 20:20:0/15:15:15

సుఫల - కాంప్లెక్స్ ఎరువు గుళ్ళు గుళ్ళుగా పైరు మొక్కలను అంటిపెట్టుకొని వుండి విత్తినప్పటినుంచి కోత వరకూ నత్రజని పోషణ అందజేస్తుంది.

సుఫల - ఎరువులో భాస్వరము పెంపొందించుటకు, అధికోత్పత్తిని సాధించుటకు కావలసిన నత్రజని, భాస్వరము, పొటాష్‌లు ఉన్నవి.

సుఫల - ఎరువులోవున్న ఉపపోషక పదార్థములైన కాల్షియం మెగ్నీషియం మరియు సల్ఫర్ ప్రధానపోషక పదార్థముల వినియోగతను పెంచును.

సుఫల - అన్ని పంటలకు - అన్ని పైరులకు అనువైన ఎరువు.

విక్రయదార్లు,

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

సుఫల

ఎ. పి. మార్కెటింగ్ రీజనల్ ఆఫీస్, పతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-500 004.

Kelpe/FCI/77/2

గంటల పంచాంగం

శ్రీ సింగభట్టు సం. ఆశ్వయుజ బ విదియ:

1977వ సం అక్టోబరు 29 శనివారం శని: బ. విదియ : ఉ 8.49, కృత్తిక : ప. 4 44, వర్జ్యం : లేదు.

1977వ సం. అక్టోబర 30 ఆదివారం ఆది: బ తదియ : ప 11.08, రోహిణి: రా. 7.36, వర్జ్యం : ప 10.38 మొదలు 12.26 వరకు, రా. 1.54 మొదలు 3.42 వరకు.

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒకుటేయని యొప్పరించిన
వరవర యత్రపేయనుం తన మవంబువళకు దా
పొరులకు నవి పేయకునికి
వర్తయలుమం పరమధర్మపథముం కిల్లన్
(మహాభారతము)

శ్రీ సింగభట్టు సం. ఆశ్వయుజ బ. విదియ : శనివారం

శ్రీ దేశాయ్ ప్రకటన

—:o:—

ఇటీవలె ఒక కాంగ్రెసు సమావేశంలో శ్రీమతి గాంధీ చేసిన ఆరోపణల విషయమై శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, చవాన్‌లు తమ తీవ్రమైన అభ్యంతరాలని తెల్పారు. ఆమె పేరులు పెట్టి చెప్పనప్పటికి జనతా పార్టీతో సర్దుబాట్లు చేసుకొనటానికి కొందరు కాంగ్రెసు నాయకులు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణ పార్టీలో కలవరపెట్టింది. ఇటువంటి ఆరోపణ కాంగ్రెసుపార్టీ చరిత్రలో కొత్త ఏమీ కాదు. 1969 లో కూడా శ్రీ నిజలింగప్ప జనసంఘం, స్వతంత్రపార్టీలతో లాలూచీ పడుతున్నారన్న ఆరోపణ జరిగింది. గురువారం నాడు వెలువడిన ఒక వార్తలో శ్రీ మొరార్జీ దేశాయ్ ఈ ప్రకటన చేశారు. కేంద్రంలో ప్రభుత్వం మారిన తరువాత కలుషితుడు కాంగ్రెసు, సంస్థా కాంగ్రెసులు కలిస్తే తాము అడ్డుపడరని శ్రీమతి గాంధీ సూచించారని ఆయన వెల్లడించారు. ఈ ప్రకటన వార్త బయటపడిన తరువాత శ్రీమతి గాంధీ దాని మీద చేసిన వ్యాఖ్య వార్త వచ్చింది. కాంగ్రెసు పార్టీలు రెండూ దగ్గరికి రావటాన్ని గురించి తాము ఒక ప్రత్యేకమయిన సందర్భంలో మాట్లాడామని ఆమె అంటున్నారు. సంస్థా కాంగ్రెసుకి చెందిన కొందరు కలవటాన్ని గురించి మాట్లాడటంవలన, తాము కలయికకి అడ్డుపడుతున్నామన్న అభిప్రాయం కొందరికి ఉండటంవలన తాము ఈ సూచన చేశామని శ్రీమతి గాంధీ అంటున్నారు. శ్రీ దేశాయ్ తమ ప్రకటనలో గమనించతగిన ఒక మాట అన్నారు. సంస్థాకాంగ్రెసు అన్న రాజకీయ పక్షం ఇప్పుడులేదని శ్రీమతి గాంధీకి తాము తెల్పామని ఆయన అన్నారు. 1969లో కాంగ్రెసు చీలిపోవటానికి ముందు జరిగినదంతా ఒక సారి గుర్తు చేసుకుంటే కట్టుబాటులని విస్మరించిన ప్రచారం ఏ వర్గం వారు చేశారో కూడా గుర్తుకి వస్తుంది. మరొకసారి అటువంటి ప్రచారం మొదలు పెట్టటానికి ప్రయత్నాలు జరుగుతునాయంటే అతిశయోక్తి కాకపోవచ్చు. శ్రీ బ్రహ్మానందరెడ్డిని తొలగించటానికి ప్రయత్నిస్తున్నవారు పూర్తిగా శ్రీమతి గాంధీ నాయకత్వాన్ని స్వీకరిస్తున్నట్లు స్పష్టంగా తెలుపుతున్నవారే. ఆమె పట్ల అంత అభిమానం కలవారు ఆమె ఆదేశాలని పట్టించుకొనరంటే నమ్మటం కష్టం. కాంగ్రెసుపార్టీ ముక్కలు కాకూడదని శ్రీమతి గాంధీ కోరుకుంటే రిక్విజిషన్ సమావేశం కోరిక వగైరాలని ఆపమని ఆమె తమ అనుచరులకి చెప్పవచ్చు. ప్రస్తుతానికి రిక్విజిషన్ సమావేశం కోరిక తీవ్రత తగ్గినట్లు కన్పిస్తుంది. కాని, అది పూర్తిగా ఉపసంహరించబడినది అనుకొనటానికి వీలులేదు. కాంగ్రెసుపార్టీ ఆరోగ్యంగా ఉంటే దేశంలోని రాజకీయాలు కూడా ఆరోగ్యంగా ఉండటానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఆ పార్టీ అసత్య ప్రచారానికి, కుటిలనీతికి అలవాటు పడిపోతే దేశం నష్టపడకతప్పదు. రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యం ఎంత అవసరమో కొందరు హెచ్చరిస్తూనే ఉన్నారు. కాంగ్రెసువారు ఈ హెచ్చరికలని పట్టించుకొనగలరని ఆశించాలి.

రు. 50 కోట్లతో రాష్ట్రంలో గ్రామీణవిద్యుద్దీకరణపథకాలు

—బద్లాని వివరణ

విశాఖపట్నం, అక్టోబరు 28 : పవర్ ట్రాన్స్‌మిషన్లను అభివృద్ధి చేసేందుకు వివిధ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డులకు గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ రు. 20 కోట్లు రుణాలను యివ్వడానికి నిర్ణయించుకున్నది.

సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. సి. బద్లాని విలేకరులతో ప్రసంగిస్తూ గ్రామీణ విద్యుద్దీకరణ పథకాల క్రింద విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు కమీషనరేట్ పథకంలో భాగంగా రు. 4.8 కోట్లతో క్లస్టర్ స్కీమ్ కార్పోరేషన్ మంజూరు చేసినట్లు చెప్పారు. శ్రీకాకుళం జిల్లాలో 1 పథకాలు, విశాఖజిల్లాలో 5 పథకాలు చేపట్టబడతాయి. దేశంలో 1.18లక్షల గ్రామాల విద్యుద్దీకరణకు సంస్థ పథకాలను చేపట్టిందని ఆయన అన్నారు. మన రాష్ట్రములో రు. 50 కోట్లతో పథకాలు చేపట్టబడినట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో 47 శాతం గ్రామాల విద్యుద్దీకరణపూర్తి అయినట్లు ఆయన చెప్పారు గ్రామీణ విద్యుద్దీకరణలోపాటు, ఇరిగేషన్ పథకాలను కూడా సంస్థ ప్రోత్సహిస్తుంది.

ఒకటిన్నర లక్షల వ్యయంతో ఏర్పాటయిన స్థానిక ఉత్పత్తి కేంద్రానికి శ్రీ బద్లాని ప్రారంభోత్సవం జరిపారు ఈ ప్రాజెక్టుకు ఆర్ ఇ సి ఆర్థిక సహాయం చేసింది.

పల్లెల అనంతపురం, కుమారపురం గ్రామాలలో చెంకీత లక్ష రుపయాలతో ఏర్పాటయిన గ్రామీణ విద్యుద్దీకరణ పథకాలను ప్రారంభోత్సవాలు జరిగాయి శ్రీ బద్లానితోపాటు, ఎస్. ఇ. శ్రీ వర ప్రసాదరావు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చీడలను చేరనివ్వని కొత్త రకం చెరకు

రామచంద్రపురం, అక్టోబరు 28 : రామచంద్రపురం, ఆలమూరు తాలూకాల్లో చెరకు పండించే రైతులు సి. ఒ. 419, 62175 రకాలు విస్తారంగా వాడుతుంటారు. అయితే ఈ రకాలకు ఎర్ర కుళ్లు తెగులు, పొలుసు పురుగు బెడద హెచ్చుగా ఉండి, చెరకు దిగుబడి తక్కువగా ఉంటోంది.

స్థానిక చెరకు ప్రత్యేక సహాయ వ్యవసాయాధికారి శ్రీ రాళ్లపల్లి సూర్యనారాయణ ఇటీవల అనకాపల్లి చెరకు పరిశోధనా కేంద్రం నుంచి 70వి11 చెరకు తెప్పించి ప్రవేశపెట్టారు. ఈ రకం చాలా వరకు చీడ పీడలను తట్టుకుని తక్కువ కాలంలో అధిక దిగుమతి నిస్తుందని ఆయన తెలిపారు సామర్లకోట చెరకు పరిశోధనా కేంద్రం సూపరింటెండెంట్ శ్రీ ఎం వెంకటేశ్వరరావు కూడా ఈ రకాన్ని సమర్థించారు. మండపేటకు చెందిన ఒక యువ కర్షకుడు యిటీవల ఈ రకం వాడి సరళతాలు సాధించినట్లు శ్రీ సూర్యనారాయణ చెప్పారు. చెట్లూరు చక్కెర కర్మాగారంవారు ఆ యువ కర్షకుని వద్ద నుంచి మొత్తం లోటును విత్తనంగా పొంది, బదారు గ్రామాలలోని రైతులకు విత్తనంగా ఎంపారు.

ఈ రకం విత్తనాభివృద్ధి ఆశయంతో 6 మాసాల్లో లోటును కొట్టివేసినందువలన 41టన్నుల దిగుబడి వచ్చిందనీ, అలాగాక వజ్రకూట రకం 10 మాసాలు నిండి లోట పెంచి ఉంటే 40 టన్నుల దిగుబడి దిగుబడి వచ్చేదని నిపుణులు అంటున్నారు.

కౌటిల్య లేఖిని

జె. పి. రాజకీయ పరిణామం—సమీక్ష

జైప్రకాశ్ బీహార్‌లో స్వాతంత్ర్య ఉద్యమంతో సంబంధమున్న రైతుకుటుంబంలో జన్మించాడు. అదే విధంగా స్వాతంత్ర్యోద్యమంతో సంబంధమున్న రైతు కుటుంబంలో ఉద్భవించిన మహా పతివ్రత, దేశభక్తురాలు ప్రభావతీదేవిని వివాహం చేసుకుని ఆదర్శ దాంపత్యం నిర్వహించాడు. జె. పి. అత్యంత అనురాగంతో ఆమెను ప్రభా ! అని సంబోధిస్తుండేవారు. రజాకార్ ఉద్యమానికి వ్యతిరేకంగా ఆంధ్ర తెలంగాణా సరిహద్దుల్లో జె. పి. వర్యటిస్తున్నప్పుడు ప్రభావతీదేవి అయనకు రాజకీయ సలహాలివ్వడం నేను చూచాను. ఆమె పేరుతో నేడు పాట్నానగరంలో ఒక ఆశ్రమంలో ఖాదీ కుటీర పరిశ్రమ నిర్వహించబడుతోంది.

విద్యార్థిగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న జె. పి. బ్రిటిషు ప్రభుత్వాన్ని త్వరగా భారతదేశం నుంచి వెళ్లగొట్టడానికి విదేశాల సహాయంతోపోరాటం సాగించాలని ఎంచి, ప్యాన్‌పోర్టు లేకుండానే అమెరికా చేరుకున్నాడు. అక్కడ జీవనోపాధికిపోలక్షలోను, తోటల్లోను కూలీనని చేసి విస్కాన్‌సిన్, ఇలియనాస్ విశ్వవిద్యాలయాల్లో చదువుకొని ఎనిమిది ఎం. ఏ. డిగ్రీలు సంపాదించాడని కీ.శే. సోషలిస్టు మహానాయకుడు యూసఫ్ మెహరల్లీ జె పి. జీవిత చరిత్రలో వ్రాశారు. విద్యాభ్యాసానంతరం భారతదేశానికితిరిగివచ్చి భారతజాతీయకాంగ్రెసు కార్యాలయంలో కార్మిక బ్యూరోలో కార్యదర్శిగా పనిచేశాడు. 1930 సత్యాగ్రహంలో పాల్గొని దాన్ని ఆపివేయడాన్ని నిర్ధించి జాతీయ ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి 1930 తరువాత జైళ్లలో ఆచార్య నరేంద్రదేవ్, అచ్యుత్‌పట్వర్ధన్ రామమనోహర్ లోహియా, అశోక్‌మెహతా కమలాదేవిచట్టోపాధ్యాయ, యూసఫ్‌మెహరల్లీ, మీనూమసాని, సత్యవతీదేవి, ముస్లీ అహమ్మద్ దిన్ మొదలైనవారితో కలిసి కాంగ్రెస్, సోషలిస్టు పార్టీని ఏర్పర్చారు. రెండవ ప్రపంచ అంతర్జాతీయ సోషలిస్టు మహాసంస్థ విధానం ప్రకారం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జాతీయ శక్తులన్నిటితో కలిసి పోరాడి దేశ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీని కాంగ్రెస్‌లో భాగంగా నడిపారు. 1941 వ్యక్తిగత సత్యాగ్రహాన్ని తీవ్రతరం చేయ్యాలని జె. పి. మొదలైన సోషలిస్టులుకోరారు. కాంగ్రెస్‌చేత సోషలిజం వైపుకు మొగ్గే తీర్మానాలు చేయించారు. 1942 ఆగస్టులో బొంబాయిలో కాంగ్రెస్ తనక్విట్ ఇండియా తీర్మానంలో స్వతంత్ర భారతదేశంలో రైతు—కూలీ అధిక్రామికుల రాజ్యాన్ని స్థాపించుతామని ఉద్ఘాటించడానికి సోషలిస్టుల కృషే కారణము. కాంగ్రెస్ నాయకులందరూ అరెస్టు కాగానే జె పి. మొదలైన సోషలిస్టు నాయకులు రహస్య స్థావరాలకుపోయి చాలవరకు అహింసాత్మకంగాను, కొద్దిగా హింసాత్మకంగానుఆగస్టు విప్లవ ఉద్యమాన్ని నడిపారు. అరెస్టయిన పిదప హజారీబాగ్ జైలు నుండి దూకి పారిపోయి నేపాల్ నుండి విప్లవాన్ని నడిపారు.

రామమనోహర్ లోహియా అయితే గురు బట్టుగా కూడా ప్రతిఘటనోద్యమాన్ని జరపాలని పిలుపునిచ్చారు. జైప్రకాష్ లోహియాలను పిన్నులతో గుచ్చి, మంచుగడ్డపైన కూర్చుండబేసి బాధలు పెట్టారు. ఇదే సందర్భంలో నేతాజీ సుభాష్ బర్మా నుండి భారత జాతీయ సైన్యం ద్వారా స్వతంత్ర యుద్ధాన్ని జరిపించాడు. బ్రిటిషు ప్రభుత్వం భారత ప్రజల శక్తిని గుర్తించింది. 1945 తర్వాత నాయకులు విడుదల కాగానే సోషలిస్టుల ఆగస్టు ఉద్యమవిప్లవపాత్రనుగాంధీ, నెహ్రూలు అమోదిస్తూ ప్రకటన చేశారు. ఇంతలోనే ఒకపార్టీ, ఒకజెండా, ఒకే నాయకుడు అనే నినాదాన్ని యిస్తూ కాంగ్రెస్ నుండి సోషలిస్టులు వైదొలగాలని బొంబాయి, ఆంధ్రాలలో కొంత మంది నినాదమిచ్చారు. కాని మిగతా కాంగ్రెసీ, విద్యార్థి యువజన కాంగ్రెస్‌ల మద్దతుతో సోషలిస్టులా సోషలిస్టు వ్యతిరేక ఉద్యమాన్ని తుదముట్టించివేశారు. 1947 ఆగస్టు 15వ తేదీ ఇండియా భారత యూనియన్, పాకిస్తాన్‌లుగా విడగొట్టబడి భారత స్వాతంత్ర్యం యివ్వబడింది. గాంధిజీతోపాటు సోషలిస్టులు మతప్రాతిపదిక మీద దేశ విభజన జరగడానికి అంగీకరించినన్నారు. ప్రజాస్వామ్యానికి, ప్రగతికి మతము, కులము వ్యతిరేక శక్తులని, విషతుల్యాలని సోషలిస్టులు విశ్వసిస్తున్నారు. 1947లో రాజకీయస్వాతంత్ర్యం రాగానే ఆర్థిక—సాంఘిక స్వాతంత్ర్యాదికి ఆయుధంగాసోషలిస్టుఇండియాపునర్నిర్మించడానికి సోషలిస్టు ఉద్యమం ప్రత్యేకంగా ఏమి చెయ్యాలని కోరిన జె పి., నరేంద్ర దేవ్‌లు నాసిక్ సోషలిస్టు మహాసభలో కాంగ్రెస్ నుండి కాంగ్రెసు సోషలిస్టు పార్టీ విడిపోయి సోషలిస్టు పార్టీ (ఇండియా)గా పని చేస్తుందని తీర్మానం చేయించారు. భారత ఉపప్రధాని పదవిని యివ్వజూపినా సోషలిజాన్ని సాధించడానికి పనికిరాదని జె.పి. తిరస్కరించాడు. ఇదే సమయంలో పాకిస్తాన్‌లో సోషలిస్టు పార్టీని నిర్మించడానికి ముస్లీ అహమ్మద్‌దిన్‌ను పాకిస్తాన్ పంపినా, అచ్చటి ఫాసిస్టు ప్రభుత్వం అందుకు వీలుకలుగ చేయక పోవడం వల్ల అహమ్మద్‌దిన్ తిరిగి వచ్చారు.

వెంటనే సోషలిజం విజాతీయమని, మన దేశానికి పనికి రాదని కాంగ్రెసునాయకులు ప్రచారం చేసినా సోషలిస్టు పార్టీ దినదినాభివృద్ధి చెందడమే గాక 1951 జనరల్ ఎన్నికలో గణనీయమైన బలం సంపాదించుకుని ముందంజ వేయసాగింది. వెంటనే సోషలిస్టుపార్టీ పురోగమనాన్ని అడ్డుకునే 1954లో ఆవడి కాంగ్రెస్ మహాసభలో సోషలిస్ట్ పద్ధతి సమాజ నిర్మాణానికిపూనుకోవాలనితీర్మానంచేశారు.

అయినా సోషలిస్టు పార్టీ పురోగమనం ఆగలేదు. అందువల్ల కొంత మంది సోషలిస్టు నాయకుల్ని కాంగ్రెసులోకి లాగివేయడానికి ప్రయత్నించారు. ఓటుల్ సోషలిస్టు మహాసభలో బడుగు దేశాల సత్వరాభివృద్ధికి పురోగామిక శక్తుల ఐక్య జాతీయ బృహత్ ప్రయత్నం చెయ్యాలని తీర్మానించారు. ఈ తీర్మానం డాక్టర్ లోహియాకు గిట్టలేదు. కాంగ్రెసు బూర్జువావర్గ ప్రాబల్యంలోపనిచేసే బహుళజాతి సంస్థలతో రాజీపడి సోషలిజాన్ని స్థాపించలేదని, అందువల్ల కాంగ్రెస్‌ను ప్రతిఘటించాలని వాదించాడు. దాంతో అశోక్‌మెహతా ఆది సోషలిస్టులువైపునుంచి సహకరించడంవైపుకుమొగ్గడము, లోహియా పార్టీ అనుమతి లేకుండా రిపా, గోవా పోరాటాలను జరపడమువల్ల సోషలిస్టుపార్టీలో తీవ్రమైన చీలికవచ్చింది ఇంతలోనే జైప్రకాశ్ మనుష్యులు మనుష్యులు మార్చి, భూదానం పాంది గ్రామీణ అసమానత్వాన్ని అరికట్టడము సరైన గాందేయవాదా అవుతుందని, హింసలేకుండా ఆర్థిక విప్లవం అందువల్ల సంభవ మవుతుందనితలచి సర్వోదయ ఉద్యమంలో చేరి మూడవ వంతాను అనుసరించారు. జె పి తనభూమిని సర్వోదయోద్యమానికిచ్చివేశారు. ఈ భావజైరుధ్యం వల్ల కాంగ్రెస్‌లో మండివచ్చిన వారిని కలుపుకుని సోషలిస్టు పార్టీ ఏర్పర్చిన ప్రజాసోషలిస్టుపార్టీ, రెండు చీలికలై ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీ లుగా పని చేయ మొదలు పెట్టింది. అంతకు ముందే కాంగ్రెసు నుండి వచ్చి కలిసిన కిసాన్ మజదూర్ పార్టీవారు ప్రజాసోషలిస్టుపార్టీ నుండి నిష్క్రమించారు. కొంతమందిసోషలిస్టులు యీ విభేదాలతో విసిగి, నెహ్రూ సోషలిజాన్ని ఉద్ధరిస్తాడని కాంగ్రెస్‌లోకలిసారు అశోక్‌మెహతాను కాంగ్రెస్‌లోకి తీసుకుని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి, కేంద్ర ప్రణాళికా మంత్రి పదవి యిచ్చారు. కాని కొద్దికాలంలోనే ఇందిరాగాంధి ఆర్థిక విధానాలు, రాజకీయ పోకడలు నచ్చక కాంగ్రెసు ప్రభుత్వం నుండి రాజీనామా చేశారు. భారతాధ్యక్ష పదవి కోరకు వచ్చిన తగాయిదాతో మెహతా పాత కాంగ్రెస్‌లో చేరాడు.

[సశేషం]

—డా: బి ఆర్ కె. రాపు.

లేఖలు

వర్ణాంతర వివాహములకు ప్రోత్సాహం

ఆర్యా, 16.10.77 [ఆదివారం] ఆంధ్రపత్రికవందు వెలువడిన వర్ణాంతర వివాహములకుప్రోత్సాహం వ్యాసముచూసిన తరువాత[రచయిత శ్రీ క్రొవ్విడి లింగరాజు గారు చివరన అడ్వాన్సుగాకృతజ్ఞతచెప్పారు. వారి కృతజ్ఞతను ఉచితంగా స్వీకరించుట కష్టంలేక] ఈ లేఖ వ్రాయక తప్పడం లేదు.

ఆ వ్యాసం పూర్తిపాటము వర్ణాంతర వివాహాలకు పారితోషికము, ప్రత్యేక గౌరవము చూపుట అధర్మము నిరుపయోగమని అని. అంటే అవి ఏ ఉద్దేశ్యముతో ఇవ్వబడుచున్నవో విజ్ఞులు గ్రహించగలరు. ప్రభుత్వము వాటియందు ప్రత్యేకత ప్రదర్శిస్తుందే కాని వాస్తవానికి వారు అందోళన పడుతున్నంత ప్రత్యేకత చూపుటలేదను నది వాస్తవం.

మతం, కులం వ్యక్తులకు సంబంధించిన విశ్వాసాలు. వ్యక్తులకు వాటంతటవే పోవాలి అంటూ ఆ వ్యాసమో వ్రాశారు. అనేక శతాబ్దాల నుండి మతం, కులం, మూఢవిశ్వాసాలుపోవాలని అనేకమంది మహనీయులు కృషి చెస్తూవచ్చినా సంఘములో మార్పు పెద్దగా కనిపించ లేదంటే ఇక వాటంతట అవే మార్పు రావడం ఎంత త్వరలో వస్తుందో సులువుగా గ్రహింపవచ్చును.

సంఘ సమైక్యతకు అవి [కులాలు, మతాలు] అడ్డొస్తున్నవని అనుకునేవాళ్లు ముందుగా తమ కులంపేరిట లభ్యమయ్యే ప్రత్యేక హక్కులను వదులుకోవాలన్నట్లు వ్రాశారు. దీనినిబట్టి సంఘ సమానత్వం కావాలని ప్రభుత్వ సౌకర్యాలు పొందేవారు మాత్రమే ఘోషిస్తున్నారన్న భావం కలుగకపోదు. గాంధి, నెహ్రూ, వీరేశలింగము, రాజారావు,మోహన్‌రాయ్‌లు అగ్రకులస్థులు కారా ? సమత కావాలని ప్రతి విజ్ఞాని వాంఛించును అనడం నిర్వివాదాంశము.

చివరగా వ్రాసే దేమంటే ఆ వ్యాసము కొంత సమంజసమైనప్పటికి సంఘ సమైక్యం సాధిస్తున్న దశలో ఎంత వరకు ముందుకు సాగడానికి ఆ వ్యాసము దోహదము చేస్తుందో ఊహించుట బహు సులభము.

అంతే కవి అంతటి విశాల స్వభావులకు ఆ వ్యాసము సమంజసమనిపించవచ్చును. కానీ అధిక సంఖ్యాకులు కవియంత విశాల హృదయులు కారే ? ఇప్పుడిప్పుడే నిద్రనుండి మేల్కొంటున్న వారిని అలాంటి రచనతో బుజ్జగిస్తే మరలా వారు నిద్రకుపక్రమించరా ?

గంగాధర, సీనియర్ ఇంటర్, గవర్నమెంటు కళాశాల, ఛాలా, తూ.గో జిల్లా

బంగారయ్య - మనవి

ఆర్యా, ది 7.10.77వ తేదీన పిరికి తనం అను నాలేఖలో నా అభిప్రాయాలు మీ పత్రికలో వెల్లడించినపుడు నా యింటికి బూతులతో నిండిన ఉత్తరాలువస్తున్నవని, అని పేర్కొన్నానేగాని, ఫలానావారు, ఫలానా వూరువారు వ్రాసినట్టు పేర్కొనలేదు అటువంటప్పుడు ది20.10.77 తేదీన మీ పత్రికలో సాయిబాబాగారు నేనటువంటి ఉత్తరాలు వ్రాయలేదనుట, ఆ మిత్రుడొక్కరే బాధపడుట, చాలా ఆశ్చర్యమనుగానున్నది. అటువంటి ఉత్తరాలు చాలావటం, వాటిని పత్రికదృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. వారి అభిప్రాయాలలాంటి అభిప్రాయాలు గల ఎవ్వరూ నాకు ఒకఉత్తరం వ్రాసియుండవచ్చు. ఎవరు వ్రాసినా అదితప్పా ? కాదా! సాయిబాబాగారుఒక్కరే కంగారుపడి ఆశ్చర్యానికి అవధులు లేవనుట విచారకరం.

బొబ్బిరి బంగారయ్య, గొల్లవారివీధి, ఆకీవీడు—534235

ఇంతటితో ఈ విషయమయిం ఉత్తర ప్రత్యుత్తరాల ప్రచురణ నిలిపివేస్తున్నాము. —సం.

మనవి

ఆర్యా! ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూపు—1 [వ్రాతపరీక్షలు 12—11—1977 నుండి] ప్రారంభమగునని [ప్రకటింపబడినది. ఈ పరీక్షకు సంబంధించి దరఖాస్తులు నిస్తూనున్నా 1976 డిసెంబరులో [ప్రకటన వెలువడినది. అప్పుడు అభ్యర్థుల వయోపరిమితి 26 సంవత్సరములుగా నిర్ణయింపబడినది. మరల 1977 జూలై నెలలో అభ్యర్థుల వయోపరిమితి 32 సంవత్సరములకు పొడిగిస్తూ సవరింపడిన [ప్రకటన వెలువడినది. అతలు వదులుకొని వుండిన 26 సంవత్సరములు దాటిన వారికి యీ ప్రకటన కొంత ప్రోత్సాహాన్ని యిచ్చింది. 32 సంవత్సరముల వయోపరిమితి యీ ఒక్క వ్రాతపరీక్షకు మాత్రమే పరిమితం. ఇక జరుగబోవు పరీక్షలకు 26 సంవత్సరముల వయోపరిమితి వుంటుంది. 1977 జూలైలో [ప్రకటన చూచి దరఖాస్తులు సంపూర్తి వారికి పరీక్షలు నవంబరులో ప్రారంభమవుతున్నాయంటు నిరాశే కల్గుతుంది. మూడు నెలల వ్యవధి మాత్రమే వున్నదంటే వారు పరీక్షకు తృప్తికరంగా సిద్ధంకారేరు. పరీక్ష పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయిలోనే వుంటుంది. 26 సంవత్సరములవయసు దాటినవారికి అర్హత యీ ఒక్క అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలంటే పరీక్షకు సిద్ధమగుటకు కనీసము ఆరునెలల వ్యవధి అయినా కావాలి. 1977 జూలైలో [ప్రకటన చేసి, 1977 నవంబరులో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించి 32 సంవత్సరములకు పొడిగించి వుంటే బాగుండేది. ఇలా మీ యీ అభిప్రాయాలు సంబంధితులకు అర్థమయ్యేటట్లు విన్నవించగలరని విన్నవిస్తున్నాము.

—సం.

మన సినిమాలు

[రు. 10 బహుమతిపొందినరచన]

బీదహీరోయిన్ కొత్తచీరలు

మన సినిమాలలో హీరోయిన్ ఎంత బీదదైనా, హీరోతో దాన్పు చేసేటప్పుడు కొత్త కొత్త చీరల్లో మెరిసిపోతూ, రకరకాల చీరలు మార్చేస్తుంది.

ద్రోణాదులశరత్‌కుమార్, కే5 డా. డి నిర్మల్‌కుమార్, 15—98, ఈదుపల్లి, బస్ కమ్‌టాక్స్ ఆఫీసు ఎదురుగా, మచిలీపట్నం.2.

చిత్ర సమీక్ష :

మనుషులు చేసిన దొంగలు

రాష్ట్రంలోని ఇతర ముఖ్య కేంద్రాలతోపాటు, విజయవాడలో నూతనంగా ప్రారంభమైన కళ్యాణ చక్రవర్తి థియేటర్‌లో విజయదశమినాటినుంచి చక్కని వినోద భరితమైన చిత్రం కృష్ణ సమర్పించు శ్రీ పద్మావతి పిక్చర్స్‌వారి మనుషులు చేసిన దొంగలు ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి.

పుట్టుకతో ఎవరూ దుర్మార్గులుకారు. పరిస్థితుల ప్రభావంతో దొంగలుగా, ఖూనీ కోరులుగా మారుతూ ఉంటారు. పదుగురిలోను గౌరవింపబడాలని ప్రతివారు ఆశిస్తారు. అయితే విధి చేతిలో కొందరు కీలు బొమ్మలుగా మారుతారు.

తల్లిదండ్రులను పోగొట్టుకున్న కుమార్, భవాని అనే అప్పదమ్మల విధివశాత్తు ఒకరి కొకరు చిన్నవాటే దూరవుచుపుతారు. మొదటివాడు పెద్ద స్మగ్లర్‌గాను, రెండవవాడు జేబుదొంగగాను తయారవుతారు. కుమార్ పెండ్లి చేసుకొని భార్యకు తన నిజజీవితాన్ని తెలియకుండా కాపం గడుపుపుతూ ఉంటాడు. అప్పదమ్మ లిద్దరూ తారసపడినప్పటికీ ఒకరికొకరు తెలుసుకొనలేక తిరుగుతుంటారు. ఒక సందర్భంలో కుమార్ నడవడిక భార్యకు తెలిసి ఇంటిని విడచిపోగా భవానీ ఆమెను తన బసకుపర్చి, తనకు తెలియకుండానే ఒదిపగార్చి ఆదరిస్తాడు భవానీకి ఆతని స్నేహితురాలుకు మధ్య అభిప్రాయ బేధాలతో క్షణంలో దూరమవుతూ, పరుక్షణంలో దగ్గరవుతూ గడుపుతుంటారు. ఈ విధంగా కాలం జరుగుతూండగానే ఆ సోదరుల జీవితాలలో అనేక సంఘటనలు ఎదురవుతాయి.

మనుషులు చేసిన దొంగలుగా అప్పదమ్మల పాత్రలను కృష్ణంరాజు, కృష్ణ పోటాపోటీగా నటించిన ఈ చిత్రంలో ఇతర పాత్రలను మోహన్‌బాబు, సాక్షిరంగారావు, మాడా, త్యాగరాజు, మంజుల, సంగీత పోషించారు. పరీం—జావేద్ కథకు మహారథి మాటలు వ్రాశారు చక్కటి బదు పాటలున్న ఈ చిత్రానికి సంగీతాన్ని సత్యం సమకూర్చారు. యు మార్యనారాయణబాబు నిర్మించగా ఎం. మల్లిఖార్జునరావు దర్శకత్వ బాధ్యతను నిర్వహించారు. మంచి కాలక్షేపానికి అనువైన ఈ రంగుల చిత్రం విడుదల శ్రీ సత్య ఫిల్మ్స్.

—శాస్త్రి

మాడూరి సమస్య

[ఈ క్రింది మా ఊరిసమస్యలుపంపినవారందరికీ ఒక నెలరోజులపాటు ఆంధ్రపత్రికి పంపుతాము. సౌకర్యాన్ని బట్టి విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్యలు పోస్టుకార్డులపైన మాత్రమే వ్రాసి పంపవలెను. ఇతరత్రా రాసినవి పరిశీలించబడవు.

చేతవోలు బడి భవనము

మా ఊరి ప్రయిమరీ పాఠశాలకి భవనం లేక బాధపడుతున్నాము.

చిల్లా వీరయ్య, చేతవోలు, పొజూరు పగరం తాలూకా [నల్లగొండ]

దామా నెల్లూరు ...

...జనాభా 2000. ఇక్కడ 30 సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేదు.

ఎస్. వి ప్రభుకుమార్, ఎస్. వెంకయ్య కుమారుడు, హెడ్‌మాష్టరు, పి. ఎస్. యు. పి. స్కూలు, దామా నెల్లూరు, సూళ్లూరుపేట తాలూకా [నెల్లూరు]

గువ్వలగుట్టపల్లి కొరత ...

1200మంది జనంకల మా గ్రామంలో దాపులు లేవు. చెరువు నీరు అారోగ్యకరంగా ఉంటాయి.

కె. వెన్నారెడ్డి, గువ్వలగుట్టపల్లి, పెద్దగొట్టిపాలెం తాలూకా, [ఒంగోలుపురం]

సంగ్రహ వార్తలు

ఈతకోట లో మహిళామండలి భవనం

కొత్తపేట సమితిలోని ఈతకోట గ్రామంలో రు. 11 వేలతో నిర్మాణమైన మహిళా మండలి భవనానికి కలెక్టరు శ్రీ యు. బి. రాఘవేంద్రరావు ప్రారంభోత్సవం చేశారు. సభకు ఎం. ఎల్. సి. శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు అధ్యక్షత వహించారు. సమితి మహిళ అధ్యక్షుడు శ్రీ కె రామకృష్ణరాజు జిల్లా స్త్రీ సంక్షేమ శాఖాధికారి శ్రీమతి రాజేశ్వరి ప్రభృతులు ప్రసంగించారు. పర్వంచి శ్రీ డి. పద్మనాభరాజు వినతి పత్రం సమర్పించారు.

* * *

మట్టలదొడ్డిలో పాఠశాల భవనం

కొత్తపేట సమితిలోని దేవరపల్లి గ్రామంలో మట్టలదొడ్డిలో రు. 16 వేల ఖర్చుతో నిర్మాణమైన ఎలిమెంటరీ పాఠశాల భవనానికి కలెక్టరు శ్రీ రాఘవేంద్రరావు ప్రారంభోత్సవం చేశారు. గత ఏడాది 165 పాఠశాల భవనాలను రు. 45 లక్షల వ్యయంతో నిర్మించినట్లు కలెక్టరు తెలిపారు. బి. డి. ఒ. శ్రీ జి వెంకటేశ్వరరావు, తహసీల్దారు శ్రీ పి. సుబ్బారావు ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పిఠాపురం సమితి ఉపాధ్యాయ సమాఖ్య

పిఠాపురం సమితి ఉపాధ్యాయ సమాఖ్యకు అధ్యక్షుడుగా శ్రీ జి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. శంకర్, వి. విజయరాఘవులు, డి. నారాయణరాజు ప్రధాన కార్యదర్శిగా శ్రీ గుంటకుడుగు గోపాలశర్మ, కార్యదర్శులుగా

దమననీతి మాని ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించండి

—బంగ్లాదేశ్ అధ్యక్షునికి జె. పి. విజ్ఞప్తి

పాట్నా, అక్టోబరు 28 : దమననీతిని విడనాడాలని, మతోన్మాదేశాలను మత మవుద్యాన్ని రెచ్చగొట్ట తగదని, ప్రజల ప్రాథమికస్వాతంత్ర్యాలను పునరుద్ధరించాలని కోరుతూ జయప్రకాశ్‌నారాయన్ బంగ్లాదేశ్ అధ్యక్షుడైన జియాఉర్‌రహ్మాన్‌కు ఒక విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ యిష్టం వచ్చిన వారిని ప్రతినిధులుగా ఎన్నుకుని తమకు నచ్చిన విధంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నెలకొల్పుకుని చట్టబద్ధమైన పాలనను పునరుద్ధరించేందుకు ఎన్నికలు జరిపించాలని కూడా శ్రీ జయప్రకాశ్ కోరారు.

బంగ్లాదేశ్ పాలకులు చరిత్ర నుండి గుణపాఠాలు నేర్చుకుని, ప్రజాస్వామ్యాన్ని తిరిగి నెలకొల్పి దేనికోసమైతే ఎంతో పోరాడి సాధించారో, ఆ స్వాతంత్ర్యాన్ని బంగ్లాదేశ్ ప్రజలకు తిరిగి లభింపజేయాలని శ్రీ జె. పి. తమ విజ్ఞప్తిలో సేరో న్నారు.

బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిణామాలను చూసి నేను చాలా బాధపడుతున్నాను. ప్రజాస్వామిక స్వాతంత్ర్యాన్ని క్రూరంగా అణచివేయడం, ఏమాకున్నుడిగా రాజకీయ నాయకులను కార్యకర్తలనులెస్సు చెయ్యడం, భారతదేశంనుంచితిరిగివచ్చిన, అడ్డమైన మంది దొంగాలీ శరణార్థులను నింపివెయ్యడం, ప్రజాస్వామ్యంలో — మామిన స్వేచ్ఛలో విశ్వాసం ఉన్న ఎవరికైనా ఆందోళన కలిగించి లీరుతాయి. సైన్ ముజిబుర్ రెహ్మాన్‌ను ఆయన కుటుంబ సభ్యులను ఘోరంగా హత్య చెయ్యడం, జైలులో నలుగురు బాధితు నాయకులను అంత మొందించడం వివాదాల పోరాటంలోపాల్గొన్న ఇతర నాయకులు కూడా అదే గతి పట్టడం మొదలైన విషాద సంఘటన వల్ల చరిత్ర గతి వక్రించి, వివాదాలవల్ల కలిగిన రాహుల్నీ పెచ్చుపోయాయి. దీనికి తోడు, రాజకీయాలు పరిత్రక రాజకీయాలుగా మారడం, రాజకీయ పార్టీలకు అన్ని రకాల రాజకీయ కార్యకలాపాలను నిషేధించడం మొదలయిన చర్యలతో పరిస్థితి మరింత అల్లాల్లమయింది. ఈ ప్రమాదకరమైన దోరణివల్ల బంగ్లాదేశ్ భవిష్యత్తుకు, బంగ్లాదేశ్ ప్రజలకు హాని వాటిల్లడమే గాక, భారతదేశంలో బంగ్లాదేశ్ పంబం ధాకుమాదా దెబ్బతగులుతుంది అని శ్రీ జె. పి హెచ్చరించారు.

సాక్ష్యం చెప్పమని ఎవరినీ నిర్బంధించేదిలేదు:

న్యాయమూర్తి షా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 28 : తమ కమీషన్ విచారణను కొనసాగిస్తున్న ఈ దశలో ఎవరినీ సాక్ష్యం చెప్పమని నిర్బంధించడం కాని, ప్రశ్నించడం కాని జరగదని న్యాయమూర్తి శ్రీ జె. సి. షా నిన్న ఇకడ స్పష్టం చేశారు.

నేను ఇంతవరకు ఏ వ్యక్తికీ, ఏ విధమైన సమన్లు జారీచేయలేదు. కమీషన్ విచారణతో సహకరించవలసిందిగా వ్యక్తులను కోరాను. వారి సహకారాన్ని అభ్యర్థిస్తూ లేఖలు వ్రాశాను అని ఆయన తెలిపారు.

కమీషన్ ఎదుట శ్రీ వి. సి. శుక్లా ఒక ప్రకటన గావిస్తూ, కమీషన్ కార్యకలాపాలను గూర్చి ప్రశ్నించి, ఈ కార్యకలాపాలను నిలిపివేయాలని కోరినపుడు శ్రీ షా పై విధంగా వివరించారు.

మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించినప్పుడు రహస్యాలను దాచగలనని చెప్పిన ప్రమాణానికి కట్టుబడి ఉంటానని శ్రీ శుక్లా అన్నారు.

కేసు పరిష్కారములకు సంబంధించిన—పరైన పద్ధతిని అనుసరించే హక్కు కమీషనుకు ఉన్నదని శ్రీ షా పేర్కొన్నారు.

ఏ వ్యక్తిపై కూడా దర్యాప్తు జరపాలని ఆదేశాలు నివ్వజాలేవటం ఈ కేసు విశేషమని, జారీ చేయబడిన ప్రకటనలో అత్యాదరాలను స్పష్టంగా పేర్కొనలేదని, నా పని సక్రమంగా నిర్వర్తించడం కొరకు అయిన వద్దలిని అనుసరించడం అవసరమని ఆయన తెలియజేశారు.

అత్యాచారాలు వాస్తవంగా జరిగాయా లేవో అన్న విషయం తాము తెలుసుకోవాలని, ఈ అత్యాచారాల విషయమై తాము కొంత సమాచారం సేకరించామని, సమాచారం సేకరణలో శ్రీ శుక్లాతోసహా అనేకమందిని సహాయపడవలసిందిగా కోరామని, అత్యాచారాలు ఎంతవరకు జరిగాయన్నది నిర్ధారణ చేసుకునేందుకే లంబి ఉద్దేశించబడిందని కమీషన్ అధ్యక్షులు శ్రీ షా శ్రీ శుక్లాకు తెలియజేశారు.

నిబంధనల కనుగుణంగా ఒక పద్ధతిని కమీషన్ అనుసరిస్తుందన్న విషయం విచారణ ప్రారంభించిన మొదటి రోజునే తాము స్పష్టం చేశామని శ్రీషా చెప్పారు.

ప్రస్తుత కమీషన్ జరుపుతున్న దర్యాప్తు ప్రాథమిక స్వభావం కలిగినది. ఎవరైనా కమీషన్‌కు సహకరించకూడదని అనుకుంటే అది వారి యిష్టం. నా దగ్గరున్న సాక్ష్యాధారాలతో నేను విచారణ జరుపుతాను అని ఆయన పేర్కొన్నారు.

కమీషన్‌కు సహకారం తెలుపవలసిందిగా మంత్రిని కోరడం, రహస్యాలను గుప్తంగా ఉంచగలమనే ప్రమాణానికి భంగం కలిగించేది కాదని, ఈ విషయమై తాను న్యాయ మంత్రిత్వ శాఖ సలహాను పొంది ఉన్నానని ఆయన విపులీకరించారు.

న్యాయవాదుల సహాయంతో కమీషన్‌కు జవాబు యిచ్చే అభ్యర్థనను ప్రస్తావించి ప్రస్తుతం కమీషన్ అనుసరిస్తున్న పద్ధతి ప్రకారం పార్టీల తరపున న్యాయవాదులు సాక్ష్యం ఇవ్వడాన్ని అనుమతించేది లేదని ఆయన అన్నారు. కమీషన్ గతిలో తమ క్లయింటులకు సహకరించడానికి పోటీ పడుతున్న న్యాయవాదులను తాము ఇంతవరకు నిరోధించలేదని ఆయన తెలిపారు.

భారతప్రభుత్వంలో రేడియో సమాచార శాఖ మంత్రిగా ప్రచురణస్వీకారం చేశామని, ప్రభుత్వరహస్యాలను గుప్తంగా ఉంచ ప్రమాణం చేశామని, అందరూ తాము కట్టుబడి ఉంటామని శ్రీ శుక్లా అన్నారు.

ఇతర కేసులో బరిగిలేట్లుగానే కమీషన్ అడిగే ప్రశ్నలవల్ల తను ప్రమాణానికి రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ఏదైనా జరగవచ్చునని శ్రీ శుక్లా భావించారు.

రాజ్యాంగ నిరపేక్షమైన ప్రశ్నలను కమీషన్ అడగరాదని శ్రీ శుక్లా కోరారు.

కమీషన్ చేపట్టిన పద్ధతి అనేక రకాలవల్ల దెబ్బతిన్నదని, విచారణను నిలిపివేయాలని ఆయన కోరారు.

మధ్యాంతకంలో సంస్కృత విశ్వవిద్యాలయం

కాంచీపురం, అక్టోబరు 28: చెంగల్పట్టు జిల్లా మధ్యాంతకంలో రు 4 కోట్ల ఖర్చుతో సంస్కృత విశ్వవిద్యాలయం నెలకొల్పబడుతుంది

జిల్లా జనతా సంఘాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 28 : శ్రీకాకుళం, విశాఖపట్నం, ప్రకాశం, చిత్తూరు, అనంతపురం, కడప, నెల్లూరు జిల్లా జనతా సంఘాలు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేతృత్వం వహించారు. తక్కిన 10 జిల్లా సంఘాలు త్వరలోనే ప్రకటిస్తాయి.

సెప్టెంబరు 29, 30, అక్టోబరు 1 తేదీల్లో సమావేశమైన రాష్ట్ర సంఘం జిల్లా సంఘాలను పునర్నిర్మించేందుకు అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంకు అధికారం ఇచ్చింది. అన్నివర్గాలవారికి ప్రాతినిధ్యం లభించాలన్న పార్టీ ఆధిపత్యసవర్గం ఆదేశ సూత్రాల సమసరించి సీటి నిర్మాణం జరిగింపని, వెనుకబడినవర్గాలు, హరిజనులు, అల్పసంఖ్యాకవర్గాలు, స్త్రీలకు 50 శాతం, అంతకు పైగాను ప్రాతినిధ్యం ఇవ్వాలన్న, శ్రీ తెన్నేటి పిల్లుడించారు.

శ్రీకాకుళం జిల్లా

అధ్యక్షుడు శ్రీ చిల్లా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీయుతులు సుగ్గు శ్రీనివాసరెడ్డి, ఎలుమర్తి రామారావు, లంక కృష్ణారావు, సి. హెచ్. వరలురామనాయుడు, (ఎం. ఎల్. ఏ.), తిమ్మిరెడ్డి సాపారావు, కార్యదర్శులు శ్రీయుతులు జి. స్వామినాయుడు, రెయ్య చంద్రయ్య, పైలాచ్చారావు, వై. ఎస్. ప్రకాశరావు, వై. శశిభూషన్, శ్రీమతి వంగపిట్టమ్మ, శ్రీ ఎ.సైదితల్లి, కోశాధికారి శ్రీ కిల్లి సరాపా పరసింహం (61 మంది సభ్యులు).

విశాఖ జిల్లా

అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎన్. సోమయాబలు, పలమర అప్పారావు, ఎ. ప్రకాశరావు, ఎ. హెచ్. కామదోహనరావు, జి.కృష్ణం నాయుడు, కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. సైదితల్లినాయుడు, కొల్లా అప్పలనాయుడు జి.ఎ.ఎస్.ఎస్.రాజు, ఖైలా నాగభూషణరావు, శ్రీమతి డి. సరస్వతీదాస్, శ్రీ బి. సూర్యనారాయణ, కోశాధికారి శ్రీ సి.తాతారావు (60 మంది సభ్యులు).

ప్రకాశం జిల్లా

అధ్యక్షుడు శ్రీ మూతుంపాటి బోసెపే ఉపాధ్యక్షులు శ్రీయుతులు దా. గరటయ్య, ఎం. శ్రీహరిరావు, జి. కోటయ్య, షేక్ ఇబ్రహీం వై. రాజారత్నం, కార్యదర్శులు శ్రీయుతులు జి. వెంకటేశం, శ్రీమతి కోపరి పద్మావతి, పాలకాలు, దేవరపల్లినారపరెడ్డి, షేక్‌హుస్సేన్, సంఘంపాటి హరిబాబు, వి. వి. నారాయణరెడ్డి, కోశాధికారి శ్రీ వెల్లంపల్లి వెంకట్యార్లు, (53 మంది సభ్యులు).

చిత్తూరు జిల్లా

అధ్యక్షుడు శ్రీ సి. పుట్టరెడ్డి, ఉపాధ్యక్షులు, శ్రీయుతులు వై. గంగాధరం, గంగనాయుడు, సి. ఎస్ రామయ్య, కె. సుధాకర్ రెడ్డి, ఎస్.ఎ. రహీమ్, కార్యదర్శులు శ్రీయుతులు ఎస్. వి. రంగారావు, ఎం. రామచంద్రారెడ్డి, చిన్నస్వామి, బి. వెంకటరెడ్డి, టి. సి. రాజన్, శ్రీమతి ఎ. విమలానాయుడు, శ్రీ ఎస్. పి. రాధాకృష్ణ, కోశాధికారి శ్రీ జి. వి. చంద్రశేఖర్‌రెడ్డి (46 మంది సభ్యులు).

న్యూఢిల్లీ, అక్టోబరు 28 : జనతా పార్టీ నాయకుడు శ్రీ అశోక్ మెహతా 66వ జన్మదినోత్సవం మొన్న ఇక్కడ నిరాడంబరంగా జరిగింది. పార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, పలువురు కార్యకర్తలు, మిత్రులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

భారత్‌లో రు.740 కోట్ల విలువగల తల్లిపాలు!

న్యూఢిల్లీ, అక్టోబరు 28: తల్లిపాలలో పౌటీన్, కాల్షియం, ప్రొవ్యు పదార్థ మొల వెక్కువజేసేందుకు ఉపకరించే ఆయుర్వేద మాత్ర ఒకటి రూపొందించబడినట్లు నిన్న ఇచట ప్రపంచ ఆరోగ్య సంస్థ సమావేశంలో వెల్లడించబడింది.

బొంబాయిలోని వాడియా మెటర్నిటీ వైద్యశాల పాన్పుగాడ్యుయేట్ సంస్థలో మహాదేండ్లుగా ఈ మాత్ర ఉపయోగింపబడుతూ వచ్చింది. డా. టి. ఎస్. పురందరే, ఆయన సహచర బృందమువారీ మాత్రతయారు చేశారు.

సమావేశంలో స్థన్యమను యొక్క పౌష్టిక విలువలను గురించి బహుధా ప్రకటించడం జరుగగా, భారత వైద్య పరిశోధక సమితి డైరెక్టరు జనరల్ డా. పి. గోపాలన్ దాని యొక్క అర్థిక ప్రయోజనాలను గురించి వివరించారు.

స్థన్యమను ప్రాప్తిస్తున్నదని ఢిల్లీలో గేదె పాల వెల రు. 2 లవంతున దీనిని లెక్క గట్టినప్పటికి స్థన్యపు అర్థిక విలువ రు. 740 కోట్లు ఉంటుందని ఆయన లెక్క చెప్పినప్పుడు సభికులు చకితులైనారు. అంటే భారతప్రభుత్వ ఆరోగ్య శాఖ బడ్జెట్‌కు వాల్లు రెట్లు కన్న ఎక్కువ.

ఇది సుమారు అంచనా అయినప్పటికి దేశంలో 2.2 కోట్లు పాలిచ్చే తల్లులున్నారనే ప్రాథమికపై పెయబడిందని డా. గోపాలన్ చెప్పారు దీనివలన బిరిగే అర్థికమైన పొదుపును లంచనా చేయాలంటే— ఈ పాలను మానివేసి పిల్లలకు డబ్బా పాలు వాడితే కలిగే శిశుకోశ హ్యాధుల నివారణ ఖర్చు కూడా కలపాలి అన్నారాయన

అధికంగా పేద ప్రజానీకము పద్ధనున్న ఈ స్థన్యం సంపతిని జాతీయ వనరుగా పరిగణించడగి ఉన్నదన్నారు డా. గోపాలన్. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పౌష్టికాహార లోపాన్ని నివారించే యోచన చేయడంలో దీనిని మన్నిక జాతీయ సంపదగా పరిగణించాలి అన్నారాయన.

పారిశ్రామికీకరణ, బస్తీ నాగరికతా వ్యాప్తి, వ్యాపార పోరణుల వల్ల ఈ సంపత్తికి మనం మన్నం కలి ంచుకుంటే పిల్లలో పౌష్టికాహారరాహిత్య సమస్య అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుతుందన్నారాయన.

భారతదేశంలో 37 లక్షల టన్నుల

ఆక్రమిత అరబ్ ప్రాంతాలనుంచి ఇజ్రేలీ వలసల తొలగింపు

సమితి సర్వప్రతినిధి సభలో భారత్ ఉద్ఘాటన

న్యూయార్క్, అక్టోబరు 28 : ఆక్రమంగా, అక్రమించుకున్న అరబ్ భూభాగాలలో నివాసాల్సిన ఇజ్రేల్ పౌరులను తొలగింపవలసిందిగా భారతదేశం ఇజ్రేలును గట్టిగా కోరింది.

సమితి సర్వప్రతినిధి సభ సమావేశంలో ఇజ్రేలు వలసల గురించి ప్రస్తుతం చర్చ జరుగుతున్నది. భారత ప్రతినిధివర్గ సభ్యులు శ్రీమతి సుమిత్రా కులకర్ణి నిన్న తన సమావేశంలో మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

1967 యుద్ధం నాటినుంచి ఆక్రమించుకున్న అరబ్ భూభాగాలలో జనాభా నిష్పత్తిని మార్చివేయడానికి తీసుకుంటున్న చర్యలను ఇజ్రేల్ విరమించాలని ఈజిప్టు, భారత్ సహా కొన్ని దేశాలు కలిగి బుధవారంనాడు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. చర్చ కూడా ఆ రోజునే ప్రారంభమైంది.

ఈజిప్టు ప్రతినిధి డాక్టర్ అబ్దుల్ మజీద్‌కు, ఇజ్రేలీ ప్రతినిధి చియామ్ హెర్జాలకు మధ్య వాగ్వివాదం చెలరేగింది.

ఈజిప్టు నాయకత్వాన 63 దేశాలు కలసి ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ఈసారి బరోపా ఆర్థిక నిపుణికి చెందినతొమ్మిది దేశాలు బలపరచాయి

శ్రీమతి కులకర్ణి మాట్లాడుతూ, ఆక్రమిత అరబ్ భూభాగాలలో సమర్థవంతమైన పరిపాలన కొనసాగుతున్నదని ఇజ్రేల్ చేసిన వాదాన్ని ఖండించారు.

ప్రస్తుత సమస్యకు, ఇజ్రేల్ వాదానికి ఏ విధమైన సంబంధమూ లేదన్నారు. ఇజ్రేలీలు వాస్తవాలను గుర్తించి, నిజ తలో వ్యవహరించాలని, ఇజ్రేలీలవలసలను వెంటనే తొలగించాలని శ్రీమతి కులకర్ణి కోరారు.

పాలస్తీనా హక్కుల పునరుద్ధరణ సమస్యపై నిన్న శుద్ధరామండలిలో అసంపూర్తి చర్చ జరిగింది. ఈ సమావేశానికి భారత ప్రతినిధి శ్రీ రిశి జైపాల్ అధ్యక్షత వహించారు.

పాలస్తీనా ప్రజల హక్కుల పునరుద్ధరణను భారత్ గట్టిగా సమర్థిస్తున్నదని ఆయన ఉద్ఘాటించారు.

నిన్న జరిగిన న్యాయ వ్యవహారాల ఉప సంఘం సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ ఇంద్రజిత్ పాట్లాడుతూ, ఒకేసారి మదింపు చేయటం గాకుండా, సమితి ప్రణాళికను అంచలవారిగా సమీక్షించాలని సూచించారు.

సమితిని పటిష్టంచేసే ఉద్దేశంలోనే సూర్పులు జరగాలని, జంపాపరచే ఉద్దేశం వుండరాదని ఆయన అన్నారు.

సమితి నిర్మాణ మూల అస్త్రాలు దెబ్బతినకుండా సూర్పులు వుండాలని ఆయన కోరారు.

వలస పరిష్కారులు పుష్ప రోజులలో అగ్రరాజ్యాలు ఉద్దేశ పూర్వకంగా వీటో పద్ధతి పెట్టినవని, అగ్రరాజ్యాల ప్రాతిపదికపై సమితి ప్రణాళికను రూపొందించారని, ఫ్రుంటు పరిస్థితులలో పెద్ద మార్పులు వచ్చినవని ఆయన తెలిపారు.

అయితే వీటో పద్ధతిని పూర్తిగా తొలగించాలని ఆయన కోరలేదు.

'బాబీ' చిత్రప్రదర్శనకు నేనే ఆదేశించాను: వి. సి. శుక్లా సాక్ష్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 28 : పక్ష్ అనేగా చిత్రానికి బదులుగా బాబి చిత్రాన్ని ఢిల్లీ దూరదర్శినిలో ప్రదర్శించవలసిందిగా తాను ఆదేశాలు పంపిన మాట నిజమేనని నేడు షా కమిషన్ ఎదుట రేడియో సమాచార శాఖ మాజీ మంత్రి శ్రీ వి. సి. శుక్లా చెప్పారు.

బాబి చిత్రాన్ని గత ఫిబ్రవరి ఆరవ తేదీన ఢిల్లీ దూరదర్శినిలో ప్రసారం చేశారు.

నేడు శ్రీ శుక్లా సాక్ష్యం చెప్పిన కార్యక్రమం మూడు గంటలసేపు జరిగింది.

ఫిబ్రవరి ఆరవతేదీన ప్రతిపక్షాల సమావేశ, ప్రదర్శన జరుగుతున్నందున, దానినుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు పక్ష్ కు బదులుగా బాబి చిత్రాన్ని టెలివిజన్‌లో ప్రసారం చేశారని ఆరోపణ వచ్చింది.

బాబి చిత్రాన్ని ప్రసారం చేయవలసింది ఆదేశాలు ఇచ్చినమాట నిజమేనని, కాని ఈ కార్యక్రమాన్ని సాయంత్రం ఆరుగంటలకే ప్రారంభించాలని మాత్రం ఆదేశించలేదని శుక్లా చెప్పారు.

ఈ మార్పు ఎందుకు చేశారని షా ప్రశ్నించారు.

శుక్లా : పక్ష్ చిత్రం ప్రదర్శించబడేందుకు ముందురోజున కొంతమంది వాదన్లకు వచ్చి ఆ చిత్రం ప్రసారయోగ్యమైనదికాదని నాతో చెప్పినట్లు గుర్తు. ఢిల్లీలో నేగాక ఇతర టి.వి. కేంద్రాల నుంచి కూడా దాన్ని ప్రసారం చెయ్యరాదని వారు నన్ను కోరారు వచ్చినవారిలో సాంఘిక సేవాకార్యకర్తలు కూడా వున్నారు.

దానిమీదట పక్ష్ను ప్రసారం చేయవద్దని అన్ని టి.వి. కేంద్రాలకు ఆదేశాలు పంపవలసిందిగా ప్రత్యేక ఆసిస్టెంట్‌గా పని చెస్తున్న వి.ఎస్ త్రిపాఠీతో చెప్పాను.

బాబి ప్రింటు ఢిల్లీలో లేకపోయినా దానిని ప్రసారం చెయాలని ఎందుకు ఆదేశించారని షా ప్రశ్నించారు.

శుక్లా :— బాబి చిత్రంపేరు అనువదించబడిన జాబితాలో వున్నది. దాన్ని ప్రసారం చేయాలన్న లేఖలు చాలా వచ్చివున్నవి. అది అభిరుచులేనే మలోక చిత్రమైనా ప్రసారమై వుండేదని భావిస్తున్నాను.

రాష్ట్రపతి విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

సభకుఆరంభమయింది.

హర్షధ్వానాల మధ్యలేచి శ్రీ సంజీవరెడ్డి తనకు జరిగిన ఘన సత్కారానికి ధన్యవాదాలు, అంజలిఘటించి ప్రజకు అందజేస్తూ ఇలా చెప్పారు.

స్థంతమంది సభకువచ్చి నాఎడ చూపిన ఆదరాభిమానాలకునా ఆరోగ్యం బాగుపడింది. అమెరికాలో పొందిన చికిత్సవల్లకాదు. కాశ్మీర్ మొదలు కన్యాకుమారి వరకు మీరంతా ఆలయాల్లో, మసీదుల్లో ప్రార్థనామందిరాలలో భగవంతుని గూర్చి నా కోసం చేసిన ప్రార్థనవల్లనే నేను మరల తిరిగి రాగలిగాను. నాకు అవే బలాన్నిచ్చినవి. ఆరోగ్యాన్ని కలిగించినవి. అంతకు ముందు నేను చేసిన వాగ్దానంచెల్లించడానికి వైద్యులుకూడదన్నా స్విట్జర్‌కు అమెరికా నుంచి రావడంలో ప్రథమంగావెళ్లాను. కాంగ్రెస్‌ను జనతాను వొడించిన జాతీయ ప్రతినిధి అయిన శ్రీ సేక్‌అబ్దుల్లా అస్వస్థంపైన రాజకీయ కారణాలవల్లకూడా నేను అక్కడికి వెళ్లాను. కాశ్మీర్‌లో మనకు మంచి సంబంధాలు ఉండాలి. తొంబైశాతం ప్రజలు ముస్లింలు. శ్రీ అబ్దుల్లా కాశ్మీర్ కేసరి అనే పేరు ఏనాడో సంపాదించి నాతీయతను ప్రోత్సహించిన గొప్పవాడు. వారు నాకుఎంతో స్వాగత సత్కారాలుచేసి కుటుంబ సభ్యునిగా గౌరవించారు.

తారని, వెంటనే వారిని అంబులెన్స్‌లో వరంగల్ రాపుపేట తీసుకొనిపోదలతామని, అక్కడ గుంటూరు డాక్టర్లు చికిత్స జరుపుతారని కోమా పరిస్థితిలోనే ఉన్నారు అక్టోబర్ 29వ తేదీ రాత్రి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు నుంచి గుంటూరుకు తీసుకురావడం జరిగింది. వారి కుమార్తె శ్రీ కాసు కృష్ణారెడ్డి తెలియజేశారు.

ఆపోహ్ వ్యవహారాలపై సలహాసంఘం నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 28 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత మార్కెటింగ్ సంఘం [ఆపోహ్] వ్యవహారాలను ఎప్పటికప్పుడు చర్చించి సలహాలు ఇచ్చేందుకుగాను 10 మంది సభ్యులతో రాష్ట్రప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించింది. చేనేత వాణిజ్యశాఖల మంత్రి శ్రీ కేశవులు నేటి ఉదయం సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం ప్రకటించారు. సలహా సంఘం ఏడాదిపాటు అధికారంలో ఉండగలదని ఆయన చెప్పారు.

సలహాసంఘంలో శ్రీయుతులు ఎం.ఎస్. శివన్న [ఎమ్మెల్యేగారు] వీరన్న [కదిరి] రామచంద్రరావు కళ్యాణి [నారాయణపేట] సంతోష్‌కుమార్ [పెద్దపెండ్యాల] సి.[పహ్లాద [పైదరాబాదు] సగడకోటయ్య [నిడుబ్రోలు] వి. రంగయ్య [మైపాడు] సి.సత్యనారాయణ [కొత్తపల్లి] బి. సార్వభౌమం [రాజాం] వీ. భండారారి [ఆపోహ ప్రత్యేకాధికారి] సభ్యులుగా ఏర్పాటు చేయబడినారు.

ప్రాథమిక చేనేత సహకార సంఘాల ఉత్పత్తి కార్యక్రమం, సర్వ సేకరణ, విక్రయ వ్యూహం, సరఫరాలో సాంకేతిక సమస్యలు, ప్రసేసింగ్, కొత్తడిజైన్లు రూపొందించడం, వస్త్ర నాణ్యత ఎరిగికట్టిన, చేనేత కార్మికుల ఎంపికలకు సంబంధించిన విషయాలు గురించి సలహాసంఘంఆపోహ్ ప్రస్తుత కార్యాధికారికి సలహాలను అందచేస్తుంది.

శ్రీ కాసు వెంగళరెడ్డి 30న నర్సారావుపేట రాక

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, అక్టోబరు 28 : గుంటూరు జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పోరుడు అయిన శ్రీ కాసు వెంగళరెడ్డి 9 నెలలుగా మద్రాసు జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిని ఈ నెల 30న స్వగ్రామమైన నర్సారావుపేటకు తీసుకురావున్నట్లు, ఆయన కుమారుడు శ్రీ కాసు కృష్ణారెడ్డి తెలియజేశారు.

1977 ఫిబ్రవరి 2న శ్రీ వెంగళరెడ్డికి మెదడులో రక్తనాళాలు పగిలి కోమాలో వున్న పరిస్థితిలో మద్రాసు జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

మద్రాసు జనరల్ హాస్పిటల్‌లో డాక్టర్ రామమూర్తి ఆధ్వర్యంలోచికిత్సపొందుతున్నారు తొమ్మిది నెలల గడిచినా స్పృహ రాకుండా కోమాలోనే ఉన్నారు అక్టోబర్ 29వ తేదీ రాత్రి సర్కార్ ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు నుంచి గుంటూరుకు తీసుకురావడం జరిగింది. వారి కుమార్తె శ్రీ కాసు కృష్ణారెడ్డి తెలియజేశారు.

గన్నవరం సమితి కార్యాలయంలో అగ్ని ప్రమాదం

గన్నవరం, అక్టోబరు 28 : 26వ తేదీ రాత్రి 2—30 గంటలకు స్థానిక పంచాయతీ సమితి కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించి కొంత రికార్డు దగ్ధమైనది.

ఆఫీసు గదులలో మంటలు చూచి, రాత్రి కాపలాపున్న వ్యక్తి కేకలు వేసుకుంటూ, మేనేజర్‌కు, బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసర్‌లకు తెలిపారు. వీరున్నూ, సమితి కార్యాలయానికి దగ్గరనున్న ఇంజినీరింగ్ ఇతర ఉద్యోగులు, వారి కుటుంబాలకు చెందిన మహిళలు, పిల్లలు హడావుడిగా ఆఫీసువద్దకు వచ్చి, మంటలను ఆర్పివేశారు.

ఈ సంఘటన గూర్చి పోలీసులకు బి.డి.ఓ తెల్పగా, పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.రామచంద్రరావు వచ్చి, పరిస్థితిని తెలుసుకొన్నారు. తమ పేర్లు ప్రమాద స్థలాన్ని చూపారు.

నిన్న సాయంత్రానికి పన్.పి. శ్రీ పాలు మంతకు పేరుగల్లుడు పట్టుకొనుటకై పోలీసు కుక్కను రప్పించారు. [స్వ.వి.]

విజయవాడలో నేటి సినిమాలు

అలంకార్	—	అర్జాంగి
అన్నపూర్ణ	—	భలేఅల్లుడు
అప్సర	—	యమగోల
దుర్గా కళామందిరం	—	చాణక్య చంద్రగుప్త
ఫ్రీహింద్	—	జేమ్సుబాండ్ 777
కళ్యాణచక్రవర్తి	—	మనుషులుచేసినదొంగలు
కనకదుర్గ	—	భద్రకాళి
,, పుడిగుండాలు	—	12 గం.
లక్ష్మీ	—	[illegible]
గీతామహాల్	—	[illegible] (ఇం.)
మారుతి	—	పట్టాభిమన్యాయం
రేవతి	—	భైరవికాళిదాసు
సమరంగ్	—	డైమండ్స్ అండ్ ఫారెస్ట్ ఎవ్వర్ [ఇం]
రాధ	—	పస్తాడే మాబాబ
రాజకుమారి	—	అడవిరాముడు
రామా	—	చిల్లరకొట్టు చిట్టెమ్మ
శాంతి	—	వీరపాండ్యకట్టబ్రహ్మన్న
సరస్వతి	—	అందాల రాణా
శ్రీకృష్ణపాలి	—	ఆమ్మోపడకన్ (హిం)
శ్రీనివాస్	—	పస్తాడే మాబాబ
హనుమాన్	—	పేమతిలకం
రామకృష్ణ	—	మాభాద్దరి కథ
గుంటూరు		
రాగోపాల్	—	చిలకమ్మ చెప్పింది
గొల్లపూడి		
రామచంద్ర	—	అత్తవారి ఇల్లు
పోరంకి		
శివాజీ	—	ఇల్లరికం

మద్రాసుకు కృష్ణ నీరు ఒప్పందంపై ఢిల్లీలో సంతకాలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

న్యూఢిల్లీ, అక్టోబరు 28 : శ్రీశైలం రిజర్వాయరు నుంచి కాలువద్వారా, పెన్నకు నీటిని తీసుకొనివెళ్ళి తద్వారా మద్రాసునగరం, వంటిటికి అవసరాలను తీర్చుటకు సంబంధించిన ఒప్పందం ప్రకారం తమిళనాడు 15 శతకోటి ఘనపుటడుగుల నీటికంటే ఎక్కువ తీసుకొనుటకు అనుమతించబడదు. జూలై 1వ తేదీ అక్టోబరు 31వ తేదీల మధ్య లభించే నీటిని తమిళనాడు తీసుకొంటుంది.

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సైతం నిర్ణయాలను పాటించడంకన్నా రూపొందించబడిన ఒప్పందంపై నేడు ఆయారాష్ట్రాలలోని నీటి పారుదల శాఖల కార్యదర్శులు సంతకాలు చేశారు. కేంద్ర నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీ సి.సి.పటేల్ సమక్షంలో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ తరపున రాష్ట్ర నీటి పారుదలశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. గోపాల కృష్ణన్ సంతకం చేశారు.

నీటి నష్టంకాకుండా కాలువద్వారా నిన్నటి

బన్సీలాల్ నిరంకుశత్వం: మాజీ మంత్రుల సాక్ష్యం

న్యూఢిల్లీ, అక్టోబరు 28: హర్యానా మాజీ ముఖ్యమంత్రి బన్సీలాల్ పై వచ్చిన అభియోగాలను గురించి శ్రీ జగన్మోహన్ రెడ్డి సంఘం దర్యాప్తు జరుపుతున్నది.

హర్యానా సివిల్ సర్వీసులోని అధికార పదవులకు ప్రత్యేక నియామకాలు జరిగినవని, రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ చెప్పిన అభ్యంతరాలను ముఖ్యమంత్రి తోసిపుచ్చారని నిన్న జరిగిన విచారణలో సాక్ష్యులు వెల్లడించారు.

1970—71 లో ఉప కార్యదర్శిగా పనిచేసిన శ్రీ కె. కె. శర్మ సాక్ష్యమిస్తూ సివిల్ సర్వీసులో ప్రత్యేక నియామకాలను చూచేవాడినని చెప్పారు. బన్సీలాల్ ఉత్తర్వులమేరకు ప్రత్యేక నియామకాలు జరి

మద్రాసు రేస్‌క్లబ్

మద్రాసు రేసులు 1977-78 అర్ధ శత సంవత్సరం

ఫిక్స్చర్స్.

నవంబరు	1977 :	6, 10, 13, 20, & 27
డిసెంబరు	1977 :	4, 10, 11, 18, 24 & 25
జనవరి	1978 :	1, 7, 8, 14, 15, 22, 26 & 27 & 29
ఫిబ్రవరి	1978 :	5, 11, 12, 19 & 26
మార్చి	1978 :	5, 11, 12, 18, 19 & 26

(మద్రాస్ అర్బన్ సెల్స్ 1978— జనవరి 11, 12 & 13)

ప్రధానమైన రేసులు జరుగు తేదీలు

సౌత్ ఇండియా 1000 గినీస్	ఆదివారము	4 డిసెంబరు 1977
సౌత్ ఇండియా 2000 గినీస్	ఆదివారము	18 డిసెంబరు 1977
సౌత్ యిండియా ఓక్స్ ..	ఆదివారము	1 జనవరి 1978
సౌత్ ఇండియా డెర్బీ స్టేక్స్	శనివారము	14 జనవరి 1978
సౌత్ ఇండియా సెంట్ లెగర్	ఆదివారము	12 ఫిబ్రవరి 1978
అర్ధ శత సంవత్సర కప్	ఆదివారము	5 మార్చి 1978

ప్రతి రోజు ప్రవేశ రేట్లు (టాక్సు, ఎక్స్‌ఛేంజీలు కలుపుకొని)

	ఎన్‌క్లోజర్ I	ఎన్‌క్లోజర్ II
అన్నిరోజులు— పురుషులు	రు 8—00	అందరికి రు 3—00
స్త్రీలు	రు 6—00	

12 సంవత్సరములలోపు పిల్లలను పైన ఎన్‌క్లోజర్లలోకి అనుమతించరు

టెలిఫోన్ 431171/2/3/4/5
Telex. MS 7476

ఆర్ సి చౌబే
సెక్రెటరీ, మద్రాసు రేస్ క్లబ్

తొలిసారి తెలుగులో గోల్డ్‌స్టార్ ఇంటర్నేషనల్ బ్యానర్

చిలకమ్మ చెప్పింది

దర్శకత్వం ఈరంకి శర్మ నిర్మాత కె బాలచందర్ నిర్మాత బలసాని గోపి

మాటలు గణేశ్ పాత్రో సంగీతం యస్ యస్ విశ్వనాథన్ ఛాయాగ్రహణ బి యస్ లోకనాథ్

త్వరలో

లక్ష్మీ సంస్థ వారి

A

వస్తోంది

లక్ష్మీ మంజైస్ లక్ష్మీ ఫిలింస్

క్రీడారంగం :

సాఫ్ట్‌బాల్: యు. పి. జట్టుపై ఢిల్లీ గెలుపు

హైదరాబాద్, అక్టోబరు 28 [illegible] ఛాంపియన్ షిప్ పోటీలో [illegible] ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ మధ్య పోటీ జరిగింది. ఢిల్లీ ఉత్తరప్రదేశ్‌ను 3—1 స్కోరుతో ఓడించింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ బాగా ఆడాయి.

మరొక పోటీలో ఆంధ్రప్రదేశ్ ఎనిమిది పరుగుల తేడాతో పుదుచ్చేరిని ఓడించింది. ఆంధ్రప్రదేశ్ 17 పరుగులు చేయగా పుదుచ్చేరి 9 పరుగులు చేసింది.

కర్ణాటక పోటీలో కర్ణాటక [illegible] స్కోరుతో ఓడించింది.

ఆంధ్రప్రదేశ్‌కు, పుదుచ్చేరికి మధ్య జరిగిన పోటీలో ఆంధ్రజట్టులోని [illegible] 2, ఉదయరాజు 2, కోవ్ 2, నర్సింహ 2, మురళీధర్ 2, శ్రీరామ 2, కె ఎస్ రెడ్డి 2, నరసకుమార్ 1 స్కోరు చేశారు.

ఫుట్‌బాల్ పోటీలు

కటక్, అక్టోబరు 28 ఇక్కడి ఒరిసా స్టేడియంలో జూనియర్ జాతీయ ఫుట్‌బాల్ పోటీలలో నిన్నటి ఫలితాలు

గ్రూప్ ఏ లో ఒరిస్సా హిమాచల్ ప్రదేశ్‌ను 5—0 స్కోరుతో ఓడించింది. గ్రూప్ బి లో తమిళనాడు హర్యానా మధ్య పోటీ 2—2 స్కోరులో డ్రా అయింది. గ్రూప్ సి లో కర్ణాటక జట్టు మణిపూర్‌ను 2—0 స్కోరులో ఓడించింది.

గ్రూప్ డి లో కేరళ జట్టు అస్సాంను 1—0 స్కోరుతో ఓడించింది.

గుంటూరు జిల్లా పాఠశాలల ఎథెలిటిక్ పోటీలు

గుంటూరు, అక్టోబరు 28 గుంటూరు జిల్లా సెకెండరీ పాఠశాలల, జూనియర్ [illegible] ఆధ్వర్యంలో [illegible] గుంటూరు మధ్య [illegible] క్రీడా పోటీలు జరుగుతాయి. క్రీడా పోటీలు ఈనెల 17 నుంచి 19 వరకు ఆంధ్రప్రదేశ్ అంతర్ [illegible] ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించే [illegible] మొదట పోటీలకు [illegible] జరుగుతుంది.

మూడు వారాలపాటు రాష్ట్రావతరణ ఉత్సవాలు

హైదరాబాద్, అక్టోబరు 28 నవంబరు 1వ తేదీ నుంచి మూడు వారాలపాటు రాష్ట్రావతరణ ఉత్సవాలు జరగనున్నాయి. సెడ్యూల్డు కులాలు, సెడ్యూల్డు తెగలు, ఇతర బలహీనవర్గాలకు ఇళ్ల స్థలాల పంపకం, రుణాల మంజూరు, ఉపాధి సంక్షేమాలకు ప్రాధాన్యతలుండే పథకాలను అమలు చేయడం, వీటి కింద గ్రామీణ విద్యుచ్ఛక్తి మొదలగు పథకాలను ప్రారంభించడం — ఈ ఉత్సవాలలో ప్రధానాంశాలుగా ఉంటాయి.

జిల్లా స్థాయిలో పై కార్యక్రమాలను అమలు చేయవలసిందిగా మంత్రులను, జిల్లా కలెక్టర్లను కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఒక లేఖ వ్రాశారు.

కావలెను

హైదరాబాద్, తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో సేల్స్ రిప్రజెంటేటివ్స్‌గా ఫార్మస్యూటికల్స్ కంపెనీలో పనిచేయుటకు ఇంటర్ డిగ్రీ వరకు చదివిన సమర్థులైన యువకులు 5 11 77లోగా తమ దరఖాస్తులు పాస్‌పోర్టు ఫోటోతో పంపండి. సెలక్టయిన అభ్యర్థులు ఉద్యోగములో చేరునపుడు, 3 వేల రూపాయలు దరావతు కట్టవలెను. మంచి జీతము మరియు కమిషన్ ఇవ్వబడును.

బాక్స్ నెం. 6682
ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

DAILY BULLETIN

శ్రీవల్లభ ఫిలింస్

యమగోల

ఎడిటర్ తాళ్ళపల్లి రామారావు

సమర్పణ: యస్ వెంకటరత్నం నిర్మాత: లక్ష్మీఫిలింస్

తాజావార్త! ఇటీవలి కాలంలో "యమగోల" ప్రారంభమైంది!

నేటి రాజకీయ సామాజిక పరిణామాలపై విసుర్లు-విమర్శలు!
కడుపుబ్బనవ్వించే చలోక్తులతో
హాస్యరస ప్రధానంగా నిర్మించిన చిత్రం!



యువతి ఆత్మహత్య

కొల్లిపర, అక్టోబరు, 28 [illegible] ఆత్మహత్య చేసుకున్నారు. [illegible] (వి)

రాబోవుచున్నది (ఎ సి) మద్రాసు [illegible] 4478[illegible]
30-10-77 [illegible] 10 30 [illegible]
మహాత్ముడు [illegible]
[illegible]

వెస్టర్న్ స్టయిల్‌లో

న్యూ అమిత్ బార్ & రెస్టోరెంట్

హోటల్ శ్రీదేవి వద్ద

పూర్తిగా ఎయిర్‌కండిషన్‌చేయబడినది
ఆబిడ్స్, మంజు కేఫ్‌ఎదురు, తిలక్‌రోడ్, హైదరాబాద్ ఫోన్ 220101
కుమారి వింగీత, సెలవిన్ & హనుమంతరావు మధురగానాలతో ఆల్ ఫ్రెడ్ & అతని బృందంచే సంగీతము
ప్రతిరాత్రి పెక్కురాధికాచే నృత్యములు
జాన్ సెషన్ ఆదివారములు & సెలవుదినములలో మ. 12 మండి సా 4 గంటలవరకు
కుమారి రాధచే నృత్యములు
ప్రవేశం ఉచితం కవర్‌చార్జీలు లేవు
రేసులకై వెళ్లువారిసదుపాయమువకుగావు
ఉ 10 గం నుండి లోజన & సాయీయాలు.

"చందు గ్రూప్" 50 నెలలు మాత్రమే!

1st డ్రా-తేది. 30.11.77

నవంబరు 15 లేదా ఈలోగా ముగియవచ్చు

1st డ్రా "నాయుడు సేవింగ్స్‌హోం" విశాఖపట్నంలో జరుగును.

కేవలము ఎనిమిదేండ్లు మరియిది ? నాయుడు సేవింగ్స్ ఇండియాలో ఏకైక లక్షాధికారి యువ సంస్థ—నాయుడు సేవింగ్స్ ఒకే ఒక క్షణంలో మీ సమస్యలన్నీ తీరిపోయేలా చేయగల ఏకైక పథకం చూడండి!

రు 3 లక్షల రూపాయలు గెలవటానికి ఒకసారి రు 1000 రూపాయలు గెలవటానికి మూడుసార్లు ఇంకా ఎన్నో బహుమతులు గెలవటానికి ప్రతి మెంబరుకు 50 శాతం లాభాలు గల పథకము మీ సొంతం బహుమతులు 17 లక్షల రూపాయలకుపైగా!

చేరిన వెంటనే 16 "హ్యాండ్ బ్యాగ్" ఉచితం!

బహుమతులతోపాటు మీరు అదనంగా సొమ్ము తిరిగిపొందండి ఏ బహుమతి రానివారికి రూ 200 బోనస్ అదనంగా లభించును.

మీరు చేయవలసినదల్లా — మొదటినెలలో రు 23 లు అతరువాత 21 నెలలు, నెలకు రు 19 చొ॥ మరియు 23వ నెలలో రు 10 మాత్రం చెల్లించండి మొత్తం పీరు చెల్లించేది 23 నెలలు మాత్రమే!

అధిక వివరములకు మీ ప్రాంతీయ ఏజెంటును కలవండి లేదా మాకు వ్రాయండి

మీ ప్రాంతీయపాదుపునంస్థ
నాయుడు సేవింగ్స్
విశాఖపట్నం-530001

సభ్యత్వముగియుచున్నది!

ధారాళమైన కమీషను మీద ఏజెంట్స్ కావలెను.
ఏజెంటు చేర్చవలసిన మెంబర్లు 5గురు మాత్రమే. ఇది ఒక ప్రకటనమాత్రమే

నేడే విడుదల!

ఉదయం ఆటతో

విజయవాడ శేషమహల్
గుంటూరు త్రివిజయలక్ష్మి

సత్యమూర్తి సంస్థ వారి కృతి!
లక్ష్మీకాంత్ కేరంగోయంకర్ నిర్మాత దేవేంద్రగోయల్ సంగీతం రవి

ఆత్మీయుడు కా



రాయలసీమ సరయూను అబ్బురపరచిన

సుగుణా బిలిమ్స్

4 వ,వారం

గడుసు అమ్మాయి

దర్శకత్వం కె.ప్రత్యగాత్మ
స్వర్ణ లతిజ్
నిర్మాతలు పి.రాఘవేంద్రరావు పి.వెంకటేశ్వరరావు

NAVRANG

నేడే విడుదల!
ఉదయం ఆటతో

డ్రీమ్‌బోయ్ కమలహాసన్ స్వీట్‌గరల్ దీప జంటగా నటించిన

శివనాగకుమారి కంబైన్స్

అందాల రాజా

వార్ట్‌లీ కలర్

దర్శకత్వం శ్రీనివాస్ సంగీతం JV రాఘవులు
నిర్మాత నాగమణీరామకృష్ణ + శ్రీవాణీ రిలీజ్

తూ॥ గోదావరి విజయశ్రీ ఫిలింస్ రాజమండ్రి * ప॥ గోదావరి ఉషా ఫిలింస్ ఏలూరు

కావలెను

మా టైపు ఇన్‌స్టిట్యూట్ ఎందు పనిచేయుటకు ఇంగ్లీషు, తెలుగు, టైపు రైటింగ్ ఇంగ్లీషు షార్టుహేండ్ పాసైన వారు కావలెను. రు 1/— చేసి అప్లిచేయు 10 11 77 లోగా పొందవలెను

ప్రిన్సిపాల్,
శ్రీ గణేశా హాల్డా
టైప్ ఇన్‌స్టిట్యూట్,
కాకినాడ—4

Edison

SOLAR ELECTRIC TRADING CO.
BL LOHAR CHAWL, BOMBAY-2 ● TEL. 340828

నవంబర్ 5 విడుదల!
ఉదయం ఆటతో

వాస్తవకథకు సజీవరూపకల్పన!....

A సారిచిత్ర

నన్ను ప్రేమించు

కిష్టమన్ కుర్

నిర్మాత: కె.యస్.రామారావు

పుట్టన్న

LAKSHMI PUBS

హక్కుదారులు - ఆంధ్ర ప్రదేశ్ ఎంటర్‌ప్రైజెస్ విజయవాడ, నైజాం: దిపబ్లిక్ రోడ్స్, సీడెడ్ నవభారత్

ఆంధ్ర, నైజాం లక్ష్మీ ఫిలింస్